విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



రైతులకు మేలు చేకూర్చేందుకు బ్యాంకుల తోడ్పడాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలోని రైతులకు మేలు జరిగే విధంగా బ్యాంకుల రుణ పరిమితులు నిర్ధారించాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. జిల్లాలో జలవనరులు పుష్కలంగా ఉన్నాయని సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. రైతులు పెద్ద ఎత్తున వివిధ రకాల పంటలు సాగు చేసేందుకు బ్యాంకులు అన్ని విధాల తోడ్పడాలన్నారు. రైతులు వారు పండించే పలు రకాల పంటలకు అవసరం మేరకు రుణాలను ఉదారంగా అందించాలన్నారు. వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరంలో రైతులకు మేలు కలిగే విధంగా ఖరీఫ్, రబి పంటలకు సాగు పెట్టుబడి ఆధారంగా రుణ పరిమితులు నిర్ణయించి ప్రతిపాదనలను రాష్ట్రస్థాయి కమిటీకి పంపించాలన్నారు. రొయ్యలు, చేపలు తదితర మత్స్య సంపద సాగుకు, ఆవులు, గేదెలు గొర్రెలు, మేకలు తదితర పశువుల కొనుగోలుకు పెట్టుబడి రుణాల పరిమితులను వాస్తవానికి దగ్గరగా ఉండేలాగున నిర్ధారించి ప్రతిపాదనలు పంపాలన్నారు. రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ ఆమోదించిన రుణ పరిమితులను అన్ని బ్యాంకు శాఖలకు పంపి సజావుగా అమలయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిసి బ్యాంకు సీఈవో శంకర్ బాబు, జనరల్ మేనేజర్ సరిత, బిజిఎం దయాకర్ రెడ్డి, ఎల్డీఎం శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, డిడిఎం రవిసింగ్,డిసిటి తిరుపా లిరెడ్డి, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి , రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు సిఎస్ ఆర్ కోటిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

మంచి ఆరోగ్యం, నడవడికతోనే కీర్తి ప్రతిష్టలు: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మంచి ఆరోగ్యం, నడవడికతో మాత్రమే ఎవరికైనా కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని, ఐశ్వర్యంతో కాదని, ఈ విషయాన్ని గుర్తించి తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించేలా తల్లిదండ్రుల్లో మార్పు రావాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉద్బోధించారు. మంగళవారం ఉదయం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్రస్థాయి జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలను జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, జిల్లాస్థాయి అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ తల్లిదండ్రులు కేవలం ర్యాంకులు చూసి కార్పొరేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పిస్తున్నారని, బాగా చదివి గొప్ప ఉద్యోగం పొంది డబ్బులు సంపాదించాలని కోరుకుంటున్నారే కానీ బిడ్డలకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ప్రయత్నించడం లేద న్నారు. విద్యతో పాటు క్రీడల వైపు కూడా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ దిశగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో మార్పు రావాలని, ప్రతిఒక్క విద్యార్థి క్రీడలపట్ల ఆసక్తి చూపేలా వారిని ప్రోత్సహిం చాలన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం, క్రీడల్లో పాల్గొనడం విద్యార్థుల దినచర్యలో ఒక భాగం కావాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులను ఉత్తేజపరచాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగనన్న క్రీడా సంబరాలకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామమన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సీఎం కప్ పోటీలు జరిగాయని, మళ్లీ ఇప్పుడు ఆయన తనయుడు ఈ పోటీలను నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్-2022 పోటీల్లో సత్తా చాటి జిల్లా కీర్తి పతాకాన్ని రెపరెపలాడిం చాలని మంత్రి పిలుపు నిచ్చారు. జేసీ కూర్మనాథ్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి క్రీడలు ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని, పిల్లలందరూ ప్రతిరోజు వ్యాయామం చేయడం, క్రీడల్లో పాల్గొనేలా వారిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. కేవలం విద్య మాత్రమే కాదని క్రీడలూ ఎంతో ముఖ్యమని, క్రీడాకారులందరూ సీఎం కప్ పోటీల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి, అధికారులకు క్రీడాకారులు క్రీడాభివందనం చేశారు. అనంతరం క్రికెట్, వాలీబాల్, కబడ్డీ జిల్లాస్థాయి పోటీలను మంత్రి ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, డి ఆర్ డి ఏ పిడి సాంబశివారెడ్డి, సెట్నెల్ సీఈవో పుల్లయ్య, చీఫ్ కోచ్ యతిరాజ్, డి ఎం హెచ్ ఓ పెంచలయ్య, ఆర్ ఐ ఓ వరప్రసాద్, ఇన్ఛార్జి డిఈఓ సుబ్బారావు, డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి,నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కాలువ నర్సింహులు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దుర్బుద్ధితోనే అనవసర ప్రేలాపనలు: వైసీపీ

విశాలాంధ్ర-కందుకూరు: ప్రభుత్వ లబ్ధినిపొందటమేకాకుండా, సంక్షేమ పథకాల ఫలాలను అనుభవిస్తూ దుర్బుద్ధితోనే పల్లె రఘు అధికారుల పై అనవసర ప్రేలాపనలు దిగటం హేయమైన చర్య అని ఓగూరు వైసిపి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించడం కోసం వెళ్లిన అధికారులపై అనవసర ప్రేలాపనలు చేసిన పల్లె రఘు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. కులం, మతం, కులం మతం వర్గం తేదాలు లేకుండా ముఖ్యమంత్రి వైఎస్, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నారన్నారు. సోమవారం శాసనసభ్యులు మహీధర్ రెడ్డి మంచుతెరలు తొలగకముందే గడప గడపకు వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమఫలాలను ఆరాతీసి ఇంకేమైన పథకాలకు అర్హత కలిగి వున్నారా అని అడుగుతున్న సందర్భంగా పల్లె.రఘు కుటుంబానికి సంక్షేమ బావుటా లో భాగంగా 2,18,952 అక్షరాలా రెండు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిది వందల యాభై రెండు రూపాయలు లబ్దిపొందారు. ఈవిషయం వివరించి మహీధర్ రెడ్డి చెప్పన్నారు. ఇది జీర్ణించుకోలేక పల్లె రఘు తన వ్యక్తిగత ప్రయోజనాలు నెరవేరలేదన్న అక్కసుతో అసహనానికి గురై చిందులు తొక్కడాన్ని గ్రామ ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారు. ఇంత లబ్ధిపొందిన వాస్తవాన్ని కూడా అంగీకరించలేకపోవడం.పల్లె.రఘు అవివేకానికి పరాకాష్ట అన్నారు. అతనిచర్య తిన్నింటి వాసాలు లెక్కబెట్టిన విధంగా వుంది. ప్రజల బాగోగులు కనుగొనేందుకు గడప గడపలకు వెళ్ళిన అధికారులపై దురుసుగా మాట్లాడిన రఘు చర్యను తీవ్రంగా ఖండించారు.

29వ రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయాలి

విశాలాలాంధ్ర-కందుకూరు: వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహా సభలు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం లో డిసెంబర్ 8,9,10, తేదీలలో జరిగే మహాసభ లను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జి. వేంకటేశ్వర్లు తెలిపారు. కందుకూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాసభ గోడ పత్రిక ను విడుదల చేసారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర్లు మాట్లడుతూ, భూమి పంచాలి బీకూలి పెంచాలి. అనే ప్రధాన లక్ష్యం తో మహా సభ జరుగు తుందని,రాష్ట్ర ప్రభుత్వము భూమిని దశవ రత్నం గా చేర్చి భూమి లేని పేదలకు, 3ఎ కారాలు చొప్పున ప్రతి కుటుంభానికి పంపిణీ చేయాలని మహాసభ డిమాండ్ చేస్తుందని తెలిపారు. డిసెంబర్ 8వ తేదీన వేలాది మంది తో, ప్రదర్శన బహిరంగ సభ జరుగు తుందని, ఈ సభకు, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు ఏ . విజయరాఘ వన్, బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు , దడాల సుబ్బారావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు గారు హజరైతారు. ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మహా సభ లు జరుగు తున్న సందర్భంగా కందుకూరు నియోజక వర్గంలో, అన్ని గ్రామాలలో సంఘం జెండా లు ఎగుర వేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు దువ్వూరు జాను,డి.యం రాయుడు,కెవిపియస్ జిల్లా కమిటి సభ్యులు జి. మాధవ మూర్తి, దమ్ము వెంకట్ పాల్గొన్నారు.

పంచాయతీ అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: జిల్లా పంచాయతీ అధికారి ఎం. ధనలక్ష్మి దుత్త లూరు మండలానికి చెందిన అన్ని పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఏఎన్ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అది పూర్తయిన తర్వాత నందిపాడు సచి వాలయాన్ని పరిశీలించారు. వారి పనులపై సచివాలయం సిబ్బందికి సూచనలు చేశారు. ఇంటింటి సర్వేపై వాలంటీర్లకు సూచనలు ఇచ్చారు. ఆ సచివాలయంలోని ఆధార్ క్యాంపును పరిశీలించారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ : ఎంపిడిఓ

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల పై బుధ, గురువారం రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు ఎంపిడిఓ సి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అందరూ ఎంపిడిఓ లు, విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు ఈ శిక్షణ లో పాల్గొంటారని. గ్రామ పంచాయితీ, మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళికలు 2023-24 సంవత్సరం నకు ఏవిధంగా తయారు చేయాలో ఈ శిక్షణ కార్యక్రమం లో వివరం గా నెల్లూరు నుంచి వచ్చిన మాస్టర్ ట్రైనర్లు తెలియచేస్తారని, ఈ సమావేశానికి తప్పక హాజరుకావాలని కోరారు.

28వ రోజు పవనన్న ప్రజాబాట

విశాలాంధ్ర-ఆత్మకూరు : పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేయా లన్న ధృఢ సంకల్పంతో కొన సాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం మంగళవారం 28వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగం గా నియోజకవర్గ జనసేన ఇన్ చార్జి నలిశెట్టి శ్రీధర్ ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని, లక్ష్మణరావు పల్లి, బంగ్లా సెంటర్, ఎస్.టీ కాలనీలలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరపున తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా బంగ్లా సెంటర్ వెనుక వైపున ఇళ్ల మధ్యలో పాముల సంచారం ఎక్కువగా ఉందని, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సకల సౌకర్యాలతో,ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన నాయకులు వంశీ, చంద్ర, నాగరాజు, భాను, గణేష్, హజరత్ పాల్గొన్నారు.

1న కలిగిరి మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- కలిగిరి: మండల కేంద్రమైన కలిగిరిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల సర్వసభ్య సమావేశం డిసెంబర్ 1 వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కళాధర్ రావు తెలియజేశారు.గురువారం ఉదయం 11 గంటలకు మండలాధ్యక్షురాలు మెట్టుకూరు శిరీషారెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి జడ్పిటిసి , ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, మండలంలోని గ్రామ పంచాయితీల సర్పంచ్ లు హాజరు కావాలని అయన విజ్ఞప్తి చేశారు. కాగా మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ఇప్పటివరకు మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలన్నారు. అజెండాలో వ్యవసాయ, విద్యుత్, పంచాయితీ రాజ్,ఇందిరా క్రాంతి పథం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం,విద్యా శాఖ, నాడు నేడు తదితరాలకు చెందిన అంశాలపై సమగ్రంగా చర్చ జరుగుతుందన్నారు. కనుక మండల సమావేశానికి అధికారులు, పైన పేర్కొనబడిన ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై మండల అభివృద్ధికి మరింతగా తోడ్పాటును అందించాలని ఎంపిడిఓ కళాధర్ రావు కోరారు.

అంగ వైకల్యంతో అధైర్య పడొద్దు

- ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ నాగసాయి సూరి పురావస్తు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: అంగవైకల్యంతో అధైర్య పడరాదని ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ నాగసాయి సూరి పురావస్తు అన్నారు. మంగళవారం పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో దర్గామిట్ట లోని, విశ్వభారతి అందుల పాఠశాలలో శాఖవరపు వెంకట రమణయ్య, లక్ష్మీ నరసమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు శాఖవరపు విజయగోపాల్, వేణుగోపాల్, మదిరి శ్రీదేవి ఆర్థిక సహకారంతో నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిత్యావసర సరుకులు అందించడం ఎంతో అభినందనీయమని, అందులో ఎందరో కవులుగా, రచయితలుగానే కాకుండా శాస్త్రవేత్త లుగా, డాక్టర్లుగా, ఉపాధ్యాయులుగా, ఐఏఎస్ అధికారులుగా కూడా ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వారిని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. నిరాశ నిస్పృహలకు లోనుకాకుండా తాము అన్ని రంగాల్లో ముందుకు వెళ్లగ లమనే దృఢ సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, ఎస్.వేణుగోపాల్, ఎస్. విజయగోపాల్, జి.శేషయ్య, యన్.ప్రసాద్, డి. శ్రీనివాసులు, పాఠశాల కరస్పాండెంట్ ప్రభావతి, హెచ్.యం రూప పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి: ఎంపీపీ

విశాలాంధ్ర-ఆత్మకూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు న్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండ లంలోని బట్టేపాడు సచివాలయంలో రివ్యూ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో అవసరమైన అభివృద్ధి పనుల గురించి, గ్రామానికి అవసరమైన పనులను గుర్తించడంపై చర్చించారు. సచివాలయం పరిధిలో అవస రమైన పనులను గుర్తించి వెంటనే తెలియచేస్తే ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొ న్నారు. చిన్న చిన్న సమస్యలను సచివాలయం పరిధిలోనే పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ శ్రీనివాసు లు, డిప్యూటీ తహశీల్దారు రాజేష్, సొసైటి చైర్మన్ వాశి పల్లి లక్ష్మిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

విశాలాంధ్ర- సీతారాంపురం: సీతారామపురం: క్రిస్మస్ పండుగ సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ డిసెంబర్ 2వ తేదీ నుండి ప్రారంభమవుతుందని టోర్నమెంట్ నిర్వాహకులు పేర్కొన్నారు. మంగళవారం వారు వివరాలు తెలుపుతూ గురువారం సీతారామపురం అరుంధతి వాడలో ఉన్న ఆర్సీఎం చర్చి మైదానం లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం అవుతుందని, ఆసక్తిగల క్రికెట్ జట్టు సభ్యులు 800 రూపాయల ఎంట్రీ ఫీజు తో నిర్వాహకులను సంప్రదించాలన్నారు. మొదటి బహుమతిగా 50 వేల రూపాయలను మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు, రెండవ బహుమతి 30 వేల రూపాయలను టిడిపి ఎంఎల్ సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, మూడవ బహుమతి 10 వేల రూపాయలను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యా దవ్ లు అందిస్తారన్నారు.

ఆర్‌టిఎస్ పై శిక్షణ నిర్వహించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - కావలి : కావలి పట్టణంలోని ఎమ్.జి.ఆర్. కళ్యాణ మంటపం నందు కావలి, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల ఆర్ టిఎస్ ట్రైనింగ్ కార్యక్రమం, ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం లను మంగళవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు రామారావు చిత్ర పటానికి పూలమాల వేసి టిడిపి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెదేపా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గం ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్, తాళ్లపాక అనురాధ, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, ఆర్ టిఎస్ రాష్ట్ర ట్రైనర్ గుంటుపల్లి శ్రీదేవి, కొండూరు పోలిశెట్టి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నేతలు, పార్లమెంట్, నియోజకవర్గ, అనుబంధ విభాగ నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జి లు, డివిజన్ ఇంచార్జి లు, బూత్ కన్వీనర్లు, ముఖ్య నేతలకు ఆర్ టిఎస్ విధివిధానాల పై ట్రైనింగ్ నిర్వహించారు.

జగన్ రెడ్డిని గద్దె దించితేనే రాష్ట్రానికి భవిష్యత్: ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పరిపాలనతో ఇదేం ఖర్మ అంటూ రాష్ట్ర ప్రజలు తలలు పట్టుకుంటున్నారని, ఆయన్ను గద్దించితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని కందుకూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు, కావలి, ఉదయ గిరి నియోజకవర్గాల ఆర్ టియస్ సమావేశం కావలిలో మంగళవారం జరిగింది. స్థానిక పార్టీ ఇంఛార్జ్ మాలెపాటి సుబ్బానాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహ న్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, ఇతర నాయకులు హాజరయ్యారు. ఇంటూరి నాగేశ్వ రావు మాట్లాడుతూ వైసీపీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, ఇతర నాయకులు అందరూ సమిష్టి గా కష్టపడాలన్నారు. తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వేముల గోపాలరావు, మాదాల లక్ష్మీ నరసింహం, నార్నే రోశయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల సుబ్బారావు, 12 మంది క్లస్టర్ ఇన్చార్జిలు, 45 మంది యూనిట్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

నారు మళ్ల పై అవగాహన అవసరం

విశాలాంధ్ర-ముత్తుకూరు: నార్మల్ పై రైతులకు అవకాశం ఎంత అవసర మని ఇందుకూరుపేట సబ్ డివిజన్ సహాయ సంచాలకులు రాజ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల వ్యవసాయాధికారి జ్యోష్ణ రాణిలు మండలంలోని బ్రహ్మదే వం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. తాళ్లపూడి రైతు భరోసా కేంద్రం పరిధిలోని మామిడిపూడి గ్రామంలో రైతులు పోసిన నార్మల్ లను, వేస్తున్న నాట్లను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లా డుతూ ఈ ప్రాంతంలో రైతుల పోసి నారుమలలో ఎక్కువగా జింక్ లోపం కనిపిస్తోందన్నారు. దాని నివారణకు 21 శాతం చిలేటెడ్ జింక్ ఒక లీటర్ నీటికి రెండు గ్రాములు లెక్కన కలిపి స్ప్రే చేయాలని తెలిపారు. తప్పనిసరిగా దారులు తీయాలన్నారు. అలాగే నారు పీకి వేసేటప్పుడు కొనలను తుంచి వేయాలన్నారు. అలా చేయడంవల్ల కాండం తులసి పురుగు గుడ్లను నివారించవచ్చని తెలిపారు. ఆరు పోసిన 15 రోజుల తర్వాత గుళికలు ఐదు గంటలకు ఎనిమిది వందల గ్రాములు చొప్పున వేయడం వల్ల కాండం తులసి పురుగును నివారించవచ్చు అన్నారు. ఎరువుల యాజమాన్య పద్ధతులను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మస్తానమ్మ, వ్యవసాయ నాయకులు శ్రీనివాసులు, సోషల్ మీడియా సర్వేపల్లి కమిటీ డైరెక్టర్ షేక్ గౌస్ బాషా, రైతులు పాల్గొన్నారు.

వైయస్సార్ చేయూత పొందిన లబ్ధిదారులను గుర్తించాలి

విశాలాంధ్ర- సీతారాంపురం: సీతారామపురం మండలంలో వైయస్సార్ చేయూత ద్వారా లబ్ధి పొందిన వారిని క్షేత్రస్థాయిలో పరిశీలనకు పశు సంవర్ధక శాఖ, డీఆర్డిఏ శాఖలు సంయుక్తంగా పనిచేయాలని డీఆర్డిఏ వెలుగు ఎపిఎం బిడబ్ల్యు. సుధాకర్ రావు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనం లో పశు వైద్యాధికారిని అనుషతో కలిసి ఇరు శాఖల సిబ్బంది తో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ చేయూతకు సంబంధించి పశుసంవర్ధక శాఖ వైఎస్ఆర్ కేపీ సీసీలు వివోఏలు లబ్ధిదారుల పరిశీలనకు సమన్వయంతోటీ వెళ్లాలన్నారు. గత సంవత్సరంలో క్షేత్రస్థాయిలో జరిగిన పరిశీలన జిల్లా స్థాయిలో మంచి పేరు వచ్చిందని కాబట్టి ఆ పేరు మరలా నెల పెట్టుకోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా 18750 రూపాయలను ఒక్కొక్క లబ్ధిదారుడికి ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా పొదుపు సంఘాల ద్వారా స్త్రీ నిధి, సిఐఎఫ్ బ్యాంకు లింకేజీ, ఉన్నతి అంతర్గత రుణం ద్వారా రుణం తీసుకున్న వారిని పరిశీలించడానికి సమన్వయంతో పనిచేయాలన్నారు.

నిరుపేద మహిళకు రూ .25వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కందుకూరు: వలేటివారిపాలెం మండలం అత్తంటి వారి పాలెం ఎస్సీ కాలనీలో భూపతి నర సింహారావు అన్న కుమార్తె భూపతి బుజ్జమ్మ వితంతు మహిళ పుట్టకతోనే ఒక కిడ్నీతో పుట్టింది. భర్త లేక ఇద్దరు పసిబిడ్డలను పోషిం చలేక ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న బుజ్జమ్మకు నెల్లూరు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇంటూరి రాజేష్ స్ఫూర్తితో కందు కూరు జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షు లు కుంచాల వెంకటేశ్వర్లు ,భూపతి నరసింహా రావు ఆధ్వర్యంలో 20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వ ర్లు మాట్లాడుతూ ఇంటూరి రాజేష్ పేద ప్రజల పట్ల చూపిస్తున్న ప్రేమను ఆప్యాయతను చూసి అయన చేస్తున్న సేవకార్యక్రమాలకు ఆకర్షితు లై ఉడతా భక్తిగా అత్తంటి వారిపాలెం గ్రామ వాసిగా తమ వంతు సహాయంగా భావించి ఆర్థిక సహాయం అందించటం జరిగిందన్నారు. ఇంటూరి రాజేష్ బాబు లాంటి సామజిక స్పృహ వున్న వ్యక్తి కందుకూరు నియోజక వర్గంకు అవసరమని అయన ఎమ్మెల్యే అయ్యే వరకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటానని వెనకడుగు వేసే ప్రసక్తే లేదని పునరు ద్ఘాటించారు.

ఉపాధ్యాయుల విభేదాలు

కుంటుపడుతున్న పిల్లల చదువులు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలం రాపూరు మేజర్ పంచాయతీ సచివాలయం 3 పరిధిలోని నవాబుపేట కాలిని లో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదు సంవత్సరాల నుండి హెచ్ఎం పద్మావతి దేవి పాఠశాల ఉపా ధ్యాయురాలు తులసి దేవి ఇద్దరూ బంధువులు వాళ్ల ఇళ్లల్లో జరిగే విషయాలన్నీ పాఠశాలకు వచ్చి ఆ విషయాల పైన వాళ్లిద్దరూ గొడవలు పడి పిల్లలకు సరైన పాఠాలు చెప్పక వాళ్లను పట్టించుకోకుండా మొబైల్ ఫోన్స్‌లో యాప్ లో కాలక్షేపంచేస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ప్రశ్నించగా వాళ్లు విద్యార్థుల తల్లిదండ్రులకు 'మీరు ఎవరికైనా చెప్పుకోండి కానీ మేము మాత్రం విద్యార్థులకు పాఠాలు చెప్పం.." అని చెప్పడం తో తల్లిదండ్రులు విద్యా కమిటీ చైర్మన్ నాగరాజు వైస్ చైర్మన్ శశికళ వాళ్లిద్దరూ ఎంఈఓ శ్రీనివాసులను కలిసి వినితి పత్రం అందించారు. ఇప్పటికే రెండు అర్జీలు ఇచ్చామని కానీ వారు పట్టించుకోకుండా ఉండడంతో వాళ్లు విలేకరుల సాయం కోరగా వాళు ఆ పాఠశాలకు వచ్చి విషయాన్ని తెలుసుకొని ఎంఈఓకి చెప్పడంతో పాఠశాలకు వచ్చారు. ఎంఈఓ శ్రీనివాసులు ఈ విషయ మై తెలుపుతూ ఇంతకు ముందే తమ దృష్టికి వచ్చిందని ఆ ఉపా ధ్యాయులను ఇంతకు ముందే తులసీ అనే ఉపాధ్యాయులకు మెమోను జారీచేశారని, అంతే కాకుండా సోమవారం రాత్రి మెడికల్ లీవ్ కావా లంటూ హెడ్మాస్టర్ కులేఖ రాయ దంతో ఆమె తిరస్కరించినప్పటికీ వృత్తి పట్ల అగౌరవంతో వ్యవహరించిన ఈ టీచర్ ని వెంటనే సస్పెండ్ చేయాలని లేదంటే పాఠశాలకు తాళాలు వేస్తామని ఎంఈఓ కు విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రు లు మీడియాతో మాట్లాడుతూ మాపిల్లలు రోడ్డు పక్కన ఉన్న ప్రాథమిక పాఠశా లకు వస్తున్నారు. రోడ్డుపైన ఎ న్నో వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. మా పిల్లలకు ఏమై నా జరగరానిది జరిగితే ఎవరు దీనికి బాధ్యులు ఈపాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులే ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియదని, అదే కాక వీళ్ళు పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా వాళ్ళని పట్టించు కోకుండా వాళ్లలో వాళ్లే గొడవలు పెట్టుకుని ఒకరికి తెలియ కుండా ఒకరు పాఠశాలకి సెలవు పెట్టుకుంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు న్యా యం చేస్తారని ఆశతో పిల్లల తల్లిదండ్రులు పేర్కొం టున్నారు.

కోర్టు ఉత్తర్వులు వచ్చే వరకు కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహిళా ఆరోగ్య కార్యకర్తలను డా.వై యస్ ఆర్ హెల్త్ క్లినిక్ లకు బదిలీ చేయుటకు కౌన్సిలింగ్ తేదీ ఈ రోజు ఇచ్చి వున్నందున ఇదే విషయం పై గతంలో మహిళా ఆరోగ్య కార్యకర్తలు కోర్టును ఆశ్ర యించారు. ఇంతవరకు న్యాయ స్థానం నుండి ఎటువంటి ఆదేశాలు రానందున కోర్టు ఆదేశాలు వచ్చేంతవరకు కౌన్సిలింగ్ ను వాయిదా వేయాలని ఏపీయన్‌జీ ఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు, కార్యదర్శి నాయుడు. వెంకటస్వామి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.పెంచలయ్య ని కలసి కౌన్సిలింగ్ ను వాయిదా వేయమని కోరారు. నెల్లూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అడ్మినిస్ట్రేటివ్ అధికారి రామగోపాల్‌ని, సంబంధిత సిబ్బందిని పిలిచి ఈ విషయంపై చర్చించి ఆరోగ్య కార్యకర్తల కౌన్సిలింగ్ ను కోర్టు తీర్పు వచ్చేంతవరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్న ట్లు యన్‌జీఓ నాయకులకు తెలిపారు. సానుకూలంగా స్పందించిన డీయంహెచ్ఓకి, యన్‌జీఓ నాయకులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు యన్. గిరిధర్,ఆర్గనైజింగ్ కార్యదర్శి జీ.రమేష్ బాబు,ఉపాధ్యక్షులు యన్. ఆంజనేయ వర్మ,యల్. పెంచలయ్య, ఈ. కరుణమ్మ, యన్. మధు, మాధవయ్య,సంయుక్త కార్యదర్శులు ఈ.విజయకుమార్, కె.రాజేంద్రప్రసాద్, జి.రామకృష్ణ, టి.చంద్రశేఖర్, మహిళా సంయుక్త కార్యదర్శి యం.వీ సువర్ణ కుమారి,జిల్లా మహిళా చైర్ పర్సన్ యు.చిన్నమ్మ నెల్లూరు నగర అధ్యక్షులు చిలకా. రామకృష్ణ,కార్యదర్శి డీ.మార్కండేయులు,నగర కోశాధికారి సురేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.జనార్దన్ రావు, ఉపాధ్యక్షు లు భూమా.శ్రీనివాసులు, జీ ఆర్. విక్రమ్, ఆర్. వెంకటేష్, రాపూరు అధ్యక్షులు,తోట.మల్లిఖార్జునరావు,బుచ్చి అధ్యక్షులు విజయలక్ష్మీ మరియు ఏపీ జీ ఈ ఏ నాయకులు పి.సతీష్ బాబు, సుధాకర్ రెడ్డి,శశికుమార్,శివకుమార్, ప్రేమలత అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్దపీట : ఎమ్మెల్యే

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: మన భవిష్యత్తు తరానికి మనమిచ్చే విలువైన ఒక్క చదువు మాత్రమే అన్న మాటకు కట్టుబడిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సంగంలోని గురుకుల కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల కళాశాలకు విచ్చేసిన శాసనసభ్యులకు ఎమ్మెల్యేకు విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేస్తూ ఘనస్వాగతం పలికారు. అనంతరం కళాశాలలోని భోజనశాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని అందించారు. అనంతరం వారితోనే సహపంక్తి భోజనం చేస్తూ తన బాల్య విశేషాలను పంచుకుంటూ భోజనం చేశారు. భోజనం అనంతరం కళాశాలలోని తరగతి గదులను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాలికలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఐఐటీ, ఎంబీబీయస్ లాంటి ఉన్నత కోర్సులతో పాటు అన్ని రకాల కోర్సులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ అందరికి అందుబాటులోకి తీసుకువస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయలను సద్వినియోగం చేసుకుని చిన్నతనం నుంచే కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తుకు బంగారు బాట చదువతోనే సాధ్యమని వారికి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. గురుకుల కళాశాల విద్యార్థులందరితో కూర్చుని సెల్ఫీ తీసుకుని వారందరికి చదువుల్లో, ఆటపాటల్లో రాణించాలంటూ ప్రోత్సహించారు.

Notice
IN THE COURT OF THE HON'BLE
II ADDL.. DIST. JUDGE::GUNTUR
M.V.O.P.No: 230 / 2016
Between:
Gangalakurthi Seshagiri Rao (Died) & Others) - Petitioners
And
Kommi Bujjamma &Others - Respondents
To,
R-4 : Anwar Basha, S/o. Sattar Saheb, Door No: 26-7-936, M.G.Nagar, Vedayapalem, A.K.Nagar, Nellore .
పై నెంబరు O.P.లోని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచు పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియ జేయమని శ్రీ కోర్టు వారు ది: 05-12-2022 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 05-12-2022
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
E. శివ లీల, M. సుబ్బారావు,
పిటీషనర్లు తరపు అడ్వకేట్స్, గుంటూరు.

Notice
IN THE COURT OF THE HON'BLE
II ADDL.. DIST. JUDGE::GUNTUR
I.A.No: 130/2019 in
M.V.O.P.No: 230 / 2016
Between:
Gangalakurthi Seshagiri Rao (Died) & Others - Petitioners
And
Kommi Bujjamma &Others - Respondents
To,
R-4 : Anwar Basha, S/o. Sattar Saheb, Door No: 26-7-936, M.G.Nagar, Vedaya palem, A.K.Nagar, Nellore .
పై నెంబరు ఓ.పి.లోని పిటీషనర్లు యాక్సిడెంటులో గంగలకుర్తి శేషగిరి రావు కేసు విచారణలో ఉండగా మరణించినందున LR పిటీషన్ దాఖలు చేయుటలో జరిగిన 728 రోజుల ఆలస్యమును క్షమించమని కోరుచూ దాఖలు చేసిన I.A.No:130/2019 పిటీషనులో 4వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 05-12-2022కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 05-12-2022
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
E. శివ లీల, M. సుబ్బారావు,
పిటీషనర్లు తరపు అడ్వకేట్స్, గుంటూరు.

Notice
IN THE COURT OF THE HON'BLE
II ADDL.. DIST. JUDGE::GUNTUR
I.A.No: 131/2019 in
M.V.O.P.No: 230 / 2016
Between:
Gangalakurthi Seshagiri Rao (Died) & Others) - Petitioners
And
Kommi Bujjamma &Others - Respondents
To,
R-4 : Anwar Basha, S/o. Sattar Saheb, Door No: 26-7-936, M.G.Nagar, Vedayapalem, A.K.Nagar, Nellore.
పైన నెంబరు ఓ.పి.లోని పిటీషనర్లు యాక్సిడెంటులో గంగలకుర్తి శేషగిరిరావు కేసు విచారణలో ఉండగా మరణించినందున సకాలంలో LR పిటీషన్ దాఖలు చేయనందున సదరు O.P is Abated అయినది. కావున to set aside abatement order కోరకు దాఖలు చేసిన I.A.No:131/2019 పిటీషనులో 4వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టువారు ది: 05-12-2022కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలువుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 05-12-2022
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
E. శివ లీల, M. సుబ్బారావు,
పిటీషనర్లు తరపు అడ్వకేట్స్, గుంటూరు.

Notice
IN THE COURT OF THE HON'BLE
II ADDL.. DIST. JUDGE::GUNTUR
I.A.No: 132 /2019 in
M.V.O.P.No: 230 / 2016
Between:
Gangalakurthi Seshagiri Rao (Died) & Others - Petitioners
And
Kommi Bujjamma & Others - Respondents
To,
R-4 : Anwar Basha, S/o. Sattar Saheb, Door No: 26-7-936, M.G.Nagar, Vedayapalem, A.K.Nagar, Nellore.
పై ననెంబరు ఓ.పి.లోని పిటీషనర్లు యాక్సిడెంటులో గంగలకుర్తి శేషగిరి రావు కేసు విచారణలో ఉండగా మరణించినందున శేషగిరి రావు యొక్క వారసులుగా చేర్చమని కోరుచూ దాఖలు చేసిన I.A.No:132/2019 పిటీషనులో 4వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనక కాలయావన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 05-12-2022 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 05-12-2022
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
E. శివ లీల, M. సుబ్బారావు,
పిటీషనర్లు తరపు అడ్వకేట్స్, గుంటూరు.

ఘోర రోడ్డు ప్రమాదం- ఇద్దరు మృతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలోని దగదర్తి మండలం సున్నపుబట్టి వద్ద రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భవాని దీక్ష మాలధారణ స్వాముల ఆటోను వెనక నుండి కంటైనర్ లారీ ఢీకొట్టింది. అక్కడికక్కడే ఒకరు మృతి చెందాడు. చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. ఐదుగురు స్వల్ప గాయాలతో కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందు తున్నారు. మృతులు వరదయ్య, నారాయణమ్మగా గుర్తించారు. భజన ముగించుకుని కోవూరు మండలం చంద్రమౌళి నగర్ నుండి స్వగ్రామం అల్లూరు మండలం సింగపేట గ్రామం చెలిక సంగంకు భవానీలు వెళుతున్నారు. ప్రమాద సమయంలో ఆటోలో ఐదుగురు చిన్నారులతో సహా 18 మంది ప్రయాణిస్తున్నారు.దగదర్తి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని సామాజిక, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణను అత్యంత ప్రణాళికా బద్ధంగా చేపట్టి ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి నగర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న వివిధ ప్రజా మరుగుదొడ్లను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రూపొందించిన టాయిలెట్ 2.0 కార్యక్రమంలో భాగంగా నూతన మరుగుదొడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పూర్తి కాబడిన మరుగుదొడ్లను వీలున్నంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. నూతన మరుగుదొడ్ల నిర్మాణంలో దివ్యాంగులకు అవసరమైన వసతులు, చిన్న పిల్లలకోసం సౌకర్యాలతో పాటు, మహిళలకు అవసరమైన శానిటరీ నాప్కిన్ లను కూడా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిర్మాణ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం స్థానిక 4వ డివిజన్ మైపాడు గేటు ప్రాంతలోని సచివాలయాన్ని కమిషనర్ సందర్శించి వివిధ రికార్డులను పరిశీలించారు. సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయి వరకు అందేలా ప్రతిఒక్క కార్యదర్శి కృషి చేయాలని, ప్రజలకు అనునిత్యం అందు బాటులో ఉండాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండవ రోజు సర్వే బృందాలను అడ్డుకున్న రైతులు

విశాలాంధ్ర- గుడ్లూరు: మండలం పరిధిలోని చేవూరు గ్రామంలో భూసేకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు కూడా సర్వే బృందాన్ని రైతులు అడ్డు కున్నారు. గ్రామ సచివాలయం వద్ద, భూసేకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పసుపు లెటి పెంచలయ్య మాట్లాడుతూ 2013 ఆర్ఆర్ చట్టం ప్రకారం ప్రయివేటు, ప్రభుత్వ ఆదీనంలో నడిపే పరిశ్రమలకు,70శాతం ప్రజలు ఆమోదం తెసుకోవాలని, కానీ ప్రజలంతా వ్యతిరేకిస్తున్న, ప్రభుత్వం బలవంతంగా భూములు తీసు కోవడం సరైంది కాదని ప్రభుత్వాన్ని విమర్శించారు. చేవూరు, రావూరు గ్రామ ప్రజల అభిప్రాయాల ప్రకారం ప్రభుత్వం నడుచు కోవాలని, గ్రామాల ప్రజలతో ప్రజాభిప్రాయాన్ని తీసు కోకుండా నిరంకుశంగా వ్యవహరించడం మంచి పద్దతి కాదన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని భూపోరాట సమితి సభ్యులు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ప్రత్యేక సబ్ కలెక్టర్ పద్మావతి రైతులతో మాట్లాడుతూ డిసెంబర్ 5వతేది గ్రామ సభ తరువాత సర్వే చేస్తామని చెప్పి ఈ రోజు సర్వే అధికారులను పంపడం సరికాదన్నారు. పరిశ్రమల కోసం, వేరే గ్రామాలను పరిశీలన చేయాలని కోరుతున్నామని అయా గ్రామాల ప్రజలు అధికారులను కోరారు. భూములు తీసుకుంటే, ఇక్కడి రైతులు, కూలీలుగా మారి పోతారు. భూమిని నమ్ముకున్న కూలీలు, పనులు దొరక్క వస్తులతో ఆకలి చావులు చస్తారు. పరిశ్రమల కోసం ప్రజలను బలి పశువులను చేస్తారా అని వేంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం, రైతుల క్షేమం కోసం, ప్రభుత్వం తననిర్ణ యాన్ని వెనక్కు తెసుకోవాలని, లేకుంటే ప్రజా పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన శిబిరంలో పోరాట కమిటీ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు, పొట్టేళ్ళ మురళి, ఎస్.వేంకటేశ్వర్లు, ఇ.బ్రహ్మయ్య, హరిబాబు, పిచ్చయ్య, రాజగోపాల్, శ్రీనివాసులు, శివాజి, రెళ్ళపల్లి అంకయ్య పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని దాసరపల్లి తోపాటు ఎస్సీ కాలనీలోలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అన్నారు రానున్న ఎన్నికల్లో జగన్ అన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ గ్రామ సర్పంచ్ గౌస్ మది మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి వైసీపీ నాయకులు మండల అన్ని శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్సార్ పొలంబడి

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు: వరిని ఆశి స్తున్న తెగుళ్లపై అప్ర మత్తం గా వుండాలని ఇందుకూరుపేట వ్యవసా య శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎ. రాజ్ కుమార్ సూచిం చారు. మంగళవారం తోటపల్లిగూడూరు మండలం లోని పాపిరెడ్డి పాళెం, టీపీ గూడూర్ బిట్ 1, మాచర్లవారిపాలెం, వరిగొండ బిట్ 2, నరుకురు, పేడూరు, కోడూరు బిట్ 1, బిట్ 2, పొట్లపూడి గ్రామాలలో డాక్టర్ వైస్సార్ పొలంబడి కార్యక్ర మాలు జరిగాయి. మండల వ్యవసాయ శాఖ అధికారి యు. గీతాకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలకు ఏడి రాజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వరిని ఉల్లికోడు, ఆకుముడత, కాండం తొలుచు పురుగు తదితర తెగుళ్ల ఆశిస్తున్నాయన్నారు. అవి ఆశించకుండా నివారించ వచ్చని ఆయన తెలిపారు. వరిలో విత్తన శుద్ధి గురుంచి అయన వివరించారు. నారుమడిలో ఎరువులు ముఖ్యంగా యూరియా రెండు కిలోలు, డిఏపి 1 కిలో, ఎంఓపి 1 కిలో వరకు వాడాలని రాజ్ కుమార్ తెలిపారు.

దళిత మాజీ సర్పంచ్ పై అధికారపార్టీ నేత జులుం

- దౌర్జన్యంగా ఇంటి స్థలం నుంచే రోడ్డు ఏర్పాటు

విశాలాంధ్ర - కావలి : కొండాపురం మండలం వెలిగండ్ల లో అధికార పార్టీ వైఎస్ఆర్సిపి నేత, సర్పంచ్ కుమారుడు బోట్లపాటి రమేష్, స్థానిక విఆర్ఓ శిద్దారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శీలం మాల్యాద్రి రెడ్డి లు వేధిస్తున్నట్లు ఆ గ్రామానికి చెందిన దళిత మాజీ సర్పంచ్ కొరివి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో తనకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పూర్వీకుల నుంచి వస్తున్న రిజిస్టర్ స్థలమైన తన ఇంటి స్థలంలో నుంచి దౌర్జన్యంగా బాట వేస్తున్నట్లు తెలిపారు. అధికారులకు ఎవరికి చెప్పినా న్యాయం జరగలేదని హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. కోర్టు ఎవరూ తన స్థలంలో దిగవద్దని స్టే ఇచ్చినట్లు చెప్పాడు. అయినా స్థానిక వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి సహకారంతో సర్పంచి కుమారుడు రమేష్ పంచాయతీ నిధులతో రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. ఇంటి స్థలంలో వారు పెంచుకున్న చెట్లును ధ్వంసం చేసి బాటగా చేశారన్నారు. ఈ సమయంలో తాను ఇంటిలో లేకపోవడంతో అడ్డుపడిన తన భార్యతో వీఆర్వో దురుసుగా మాట్లాడడని తెలిపారు. కోర్టు ఆర్డర్ ఉందని చెప్పినా ఇలాంటివి ఎన్నో చూశామని, పెద్ద పెద్దవే కూలుతున్నాయని, చాలా వ్యంగంగా మాట్లాడారని చెప్పారు. న్యాయం చేయాలని స్థానిక ఎస్సై పిర్యాదు చేయగా కనీసం కన్నెత్తి చూడలేదన్నారు. తాను టీడీపి పార్టీలో ఉండడం, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడుగా ఉన్నానన్న కక్షతోనే వేదిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు న్యాయం చేయాలని కోటేశ్వరరావు కోరారు.

రామాయపట్నం పోర్టు నిర్వాసితుల గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర- గుడ్లూరు: రామాయపట్నం పోర్టు నిర్వాసి తులకు సంబంధించి నిర్మిస్తున్న పునరావాస కాలనీల్లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలను, గృహ నిర్మాణా లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికా రులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టర్ చక్రధర్ బాబు, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, రామాయ పట్నం పోర్టు ఎం.డి ప్రతాప్ రెడ్డి లతో కలసి రామాయపట్నం పోర్టు పరిధిలోని నిర్వాసిత గ్రామాలైన మొండివారిపాలెం, ఆవులవారిపాలెం గ్రామాలకు సంబంధించి నిర్మిస్తున్న ఆర్. అండ్ ఆర్ కాలనీని సందర్శించి, ఆర్ అండ్ ఆర్ కాలనీలో చేపడుతున్న పునరా వాస పనులను పరిశీలించారు. అక్కడ చేపడుతున్న పునరావాస పనుల వివరాలు, ప్యాకేజీ పురోగతి, భూ సేకరణ ప్రక్రియ పురోగతి తదితర అంశాలకు సంబంధించిన వివరా లను కలెక్టర్, అధికారులను అడిగి తెలుసు కున్నారు. రోడ్లు, విద్యుత్, తాగు నీటి వసతి, విద్య, వైద్యం తదితర వసతులతో ఆర్అండ్ ఆర్ కాలనీలో చేపడు తున్న పునరా వాస పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ చక్రధర్ బాబు, అధికారులతో కలసి పోర్టు నిర్మాణ పనులను పరిశీలించి, పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పోర్టు అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట రామా యపట్నం పోర్టు లైజనింగ్ అధికారి ఐ.వి.రెడ్డి, భూసేకరణ డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ పద్మావతి, గుడ్లూరు తహాశీల్దార్ లావణ్య , సర్వేయర్లు పాల్గొన్నారు.

వైసీపీలో టీడీపీ నాయకుల చేరిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నేడు నెల్లూరు రూర ల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ నియోజక వర్గ పరిధిలోని కాకుపల్లి గ్రామానికి చెందిన టీడీపీ రూరల్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కాలంశెట్టి మోహన్ రావు, వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీలో కొత్తగా చేరినవాళ్ళు, పార్టీ సీనియర్ నాయకులు, మొదటి నుండి పార్టీకోసం కష్టం చేసిన వారు అందరూ కలిసికట్టుగా రూరల్ నియోజక వర్గంలో వైసీపీ బలోపేతానికి కృషి చేస్తూ, ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలని ప్రతీ గడపకూ చేరేలా పని చేయాలన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు చేస్తున్నముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, నెల్లూరు రూరల్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి ప్రజలందరి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దాట్ల చక్రధర్ రెడ్డి, కాకుపల్లి సర్పంచ్ కే. సుభాషిణి, ఉపసర్పంచ్ సల్మాన్, వైసీపీ నాయకులు కోసూరు కేశవులు, రమణయ్య, రాధయ్య, మహేంద్ర రెడ్డి, ఈశ్వరయ్య, సునీల్ రెడ్డి, వేణు, నాగేశ్వర రావు గౌడ్, భాస్కర్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

జ్యోతీరావ్ పూలే సంఘ సంస్కర్త

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్త్రీలు, కింది కులాలవారు చదువుకొని విజ్ఞాన వంతులైతేనే సామాజిక దురాచారాలు పోతాయని నమ్మిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొన్నారు. శ్రీరామ రాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల్లూరు బి.వి.నగర్ లోని ట్రస్ట్ కార్యాలయంలో జ్యోతి రావు పూలే వర్ధంతి జరిగింది. ముందు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామరాజు మాట్లాడుతూ థామస్ పయినే రచించిన 'రైట్స్ ఆఫ్ మెన్' అనే గ్రంథం పూలేపై ఎంతగానో ప్రభావం చూపిందన్నారు. ట్రస్ట్ సెక్రటరి కె. మురళీమోహన్ రాజు మాట్లాడు తూ 1848లో భారతదేశ సాంఘిక సంస్కరణల స్వరూపాన్ని మార్చిన సంఘటన జరిగిందని, పూలే అగ్రవర్ణానికి చెందిన చెందిన మిత్రుని ఇంట వివాహానికి వెళ్లి ఆఊరేగింపులో పాల్గొన్నారు. అక్కడి అగ్రవర్ణ పెద్దలు తక్కువ కులం వాడివి తమతో కలిసి నడుస్తావా? అంటూ తిట్టి అవమానిం చారన్నారు. వీరిలో ఆనాడు కొత్త ఆలోచనలు అంకురించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహీధర్ రెడ్డి, శ్రీనివాసులు, నవీన్ రెడ్డి, ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇంటివద్దకే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాష్ట్రప్రభుత్వం గ్రామాలలో ఉండే ప్రతి ఇంటికి వైద్యసేవలు అనే లక్ష్యంతో ప్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఈ ప్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వలేటివారి పాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్.శ్రీనివాసులు అన్నారు.సోమవారం మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయంలో ప్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్. శ్రీనివాసులు మాట్లాడుతూ 104సేవలలోదీర్ఘకాలిక జబ్బులు అయినషుగర్,బీపీ, ఆస్తమా వం టి జబ్బులకు చికిత్స అందించడమే కాకుండా నెలకు సరిపడా మందులు అందిస్తామన్నారు.104సేవలో ఒక డాక్టర్, ఎంఎల్.పి హెచ్.ఈ లు,ఏఎన్ ఎం లు, హెల్త్ అసిస్టెంట్ లు సేవలు అందజేస్తారని తెలిపారు. కామెర్లు, రక్తపోటు, మధు మేహం, నేత్ర, ముక్కు, చెవి,గొంతు, తదితర వ్యాధులకు వైద్యం అందజేస్తారన్నారు. డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, ఏఎన్ ఎం.ప్రమీలా రాణి, సూపర్వైజర్ నిర్మల ,ఆచాలు.ఆదిలక్ష్మి, భాగ్యలక్ష్మి, వివిధ రాకాల వ్యాధులతో బాధ పడుతున్న ప్రజలు పాల్గొన్నారు.

ఇంటూరి నాగేశ్వరరావుని మండల ఎస్సి నాయకులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: టీడీపీ కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుని లింగసముద్రం మండల ఎస్సీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మండలం లోని పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాయకులు అన్ని గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో పర్యటిస్తూ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రచారం చేయాలని సూచించారు. గ్రామాల్లో సమస్యలను తెలుసుకుంటూ వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అనంతరం ఎస్సి నాయకులు నాగేశ్వరావుని శాలువాతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, ఐటిడిపి కోఆర్డినేటర్ దారా దేవిడ్, మాజీ సర్పంచ్ బండ్లమూడి రామయ్య, ఏపూరి పద్మారావు, పందల వినయ్, ఒంగోలు అబ్రహం, విస్తర్ల వెంకట్రావు, కుదారి విష్ణు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పొగ మంచుతో వాహనచోదకుల ఇక్కట్లు

విశాలాంధ్ర- కోవూరు: వాతావరణం లో పలు మార్పులు ఏర్పాటు తో. నియోజకవర్గం లో పలు చోట్ల. దట్టమైన పొగ మంచు కమ్ము కోవడం వల్ల. ప్రజలు. మరో వైపు వాహనం చోదకులు కు ఇక్కట్లు తప్పలేదు. ఇలా వాహనం లు దీకొనడం. ఇలా ఎన్నో సంఘటనలు జరిగి ప్రయాణికులు వెళ్తున్న పలు రకాలు వాహనాలు ఢీకొట్టుకున్న ఘటనలు ఉన్నాయి. కోవూరు బైపాస్, అల్లూరు, కొడవలూరు, అల్లూరు, దగదర్తి, మండలాల రోడ్డు మార్గంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

పక్కాగా భూ సర్వే నిర్వహించాలి: జేసీ

విశాలాంధ్ర-తలువాయి : మండలంలో జరుగుతున్న భూ రి సర్వే కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పరిశీలించారు. ముందుగా ఉయ్యాల పల్లి వెంకట రామరాజుపేట చింతలపాలెం గ్రామాలను పరిశీలించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పక్కాగా సర్వే నిర్వహించాలని డిసెంబర్ నెలాఖరు లోపల అయిపోయే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం మాదన్న గారు పల్లి సచివాలయం, కుల్లూరు సచివాలయలను ఆయన తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడుతూ అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తప్పనిసరిగా సమయానికి సచివాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ సోమ్లా నాయక్ పాల్గొన్నారు.

టీడీపీ నేతలకు అజీజ్ పరామర్శ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పొట్టేపాలెం గ్రామంలో గ్రామ టీడీపీ నాయ కుడు ఫిరోజ్ తల్లి అనారోగ్యంతో వైద్యం పొందుతున్నారు. పొట్టేపాలేం లోని వారి నివాసం లో వారిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొండ్లపూడి గ్రామంలో గ్రామ టీడీపీ నాయకుడు ఒంటేరు విజయ్ తండ్రి అనారోగ్యంతో వైద్యం పొందు తున్నారు. కొండ్లపూడి లోని వారి నివాసం లో వారిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. వారితో పాటు జలదంకి సుధాకర్, ప్రశాంత్ కుమార్, బాలకృష్ణ, పెంచలయ్య, శీనయ్య, సుబ్రహ్మణ్యం ఉన్నారు.

కల్తీ మాంసం విక్రయాలు !

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'నెల్లూరు లో చికెన్ కొంటున్నారా? అయితే అది నిల్వ వున్న కుళ్లిన మాంసం అయివుండ వచ్చు.. నెల్లూరులో కొన్ని హోటళ్ల లో మాంసాహారం తింటున్నారా? అయితే అది మీ ఆరోగ్యాన్ని పాడు చేయవచ్చు.. ఎలా అంటే ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వ్యర్థాల తో కూడిన కల్తీ మాంసం కలిసి వుండొచ్చు. నెల్లూరు నగరం వెంకటేశ్వరపురం ప్రాంతం లోని చికెన్ దుకాణాల మీద హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వెంకటేశ్వర పురం లోని బిస్మిల్లా చికెన్ షాప్ లో నిల్వ ఉంచిన 100 కేజీల చికెన్ ని సీజ్ చేశారు. వినియోగదారులు నుండి ఫిర్యాదు రావడంతో హెల్త్ అధికారి వెంకటరమణ చికెన్ దుకాణాలపై దాడులు నిర్వహించారు. నెల్లూరు నగరంలో కొన్ని రోజుల క్రితం చెన్నై నుండి కుళ్ళిన చికెన్ వ్యర్థాలు వందల కేజీల చికెన్ని హోటల్స్ కు సరఫరా చేయడానికి తీసుకు వస్తుండగా జిల్లా హెల్త్ అధికారి సీజ్ చేశారు. దీంతో నెల్లూరు నగరం లోని మాంసం ప్రియులు దుకాణాల్లో మాసం కొనాలంటే హడలి పోతున్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ లోని హెల్త్ ఆఫీసర్ ఇతర అధికారులు తూతూ మంత్రంగా మాత్రమే తనిఖీలు నిర్వహిస్తూ వున్నారని అలా కాక నిరంతరాయం గా మాంసం దుకాణాలు తో పాటు ఆహార సంబంధిత రంగాల్లో తనిఖీలు చేపట్టి ప్రజల ఆరోగ్యం కాపాడాలని నగర ప్రజలు కోరుతున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- కొడవలూరు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశ మందిరంలో బుధవారం సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పకహాజరు కావాలని ఆయన కోరారు.

ఘనంగా అయ్యప్ప స్వాముల మహా పడిపూజ

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపాడు మండలం చుంచులూరు గ్రామంలో అయ్యప్ప స్వాముల మహా పడిపూజా కార్యక్రమాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వందలాదిగా తరలి వచ్చిన మాల దారుల సమక్షంలో అయ్యప్ప స్వామికి సకల పూజా కార్యక్ర మాలు, అభిషేకాలు నిర్వహిం చారు. స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో గ్రామం పులకించింది.అరటి బోదెలతో, పండ్లతో, వివిధరకాల పూలతో,దీపాలంకరణతో అయ్యప్ప స్వామి వారి పూజా మండపాన్ని దేదీప్యమానంగా అలంకరించారు. కన్నుల పండుగగా, కనీ వినీ ఎరుగని రీతిలో నిర్వహించిన అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం తో చుంచులూరు గ్రామం ఆధ్యాత్మికతను సంతరించు కోగా, స్వాములు చేసిన భజనలు,భక్తి పాటలు భక్తులను ఎంతగానో ఆకట్టు కున్నాయి. అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాన్ని తిలకిం చేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు, గ్రామస్థులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు.పూజా మండపాన్ని ఎంతో కళాత్మకంగా అద్భుతంగా తీర్చిదిద్దిన లైటింగ్ డెకరేషన్ తంగేడుపల్లి శ్రీనును పలువురు ప్రశంసించారు.గ్రామానికి చెందిన మాల దారులు యలగాల వెంకటేశ్వర్లు, తోకా రమణయ్య,కోట విజయ్ భాస్కర్ రెడ్డి,యలగాల చిట్టి, తంగేడు పల్లి శ్రీనివాసులు, యలగాల మాలకొండయ్య,బాశిరెడ్డి శివా రెడ్డి, దువ్వూరు నితీష్, మహేష్, సురభి బోయిన సుమన్, నాగరాజు, పూసపాటి బద్రి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

2న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక మండల సర్వసభ్య సమావేశం డిసెంబర్ 2న జరుగునని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి ఐజాక్ ప్రవీణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షురాలు మూలే పద్మజ అధ్యక్షతన జరుగునన్నారు స్థానిక శ్రీ శక్తి భవనం లో శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తారు. ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అన్ని శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనాలని కోరారు.

రొయ్యలు చేపల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- బిజెపి జిల్లా నేత బోలా

విశాలాంధ్ర- మనుబోలు: జిల్లాలో వేల మంది రొయ్యలు చేపలు రైతులు నష్టపోయి ఉన్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా బిజెపి నేత బోలా శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం కాగితాలపూరులో తమ నివాసం వద్ద విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో దాదాపు పదివేల మంది రొయ్యలు చేపల రైతులు ఉన్నారని ప్రస్తుతం గణనీయంగా ఆదాయాన్ని కోల్పోయిందని ,తక్షణం ప్రభుత్వం ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని ఆక్వా రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. జోన్లుగా విభజించి విద్యుత్ ధరను యూనిట్ ఒకటిన్నర రూపాయలు ఉండగా మూడున్నర రూపాయలకు పెంచేశారని దీనివల్ల రైతాంగం మోయలేని ఆర్థిక భారాన్ని ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. రొయ్యల కౌంటును బట్టి ధర 180 నుండి 200 కు పడి పోయిందని ఇదే క్రమంలో రొయ్యల మేతల ధరలు విపరీతంగా పెరిగాయనిహేచరీలకు ప్రభుత్వం నుండి ఏ విధమైన సహకారం లేకపోవడంతో ఆక్వా రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతోందన్నారు. తక్షణం ఇబ్బందుల్లో ఉన్న ఆక్వా రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండు చేశారు.

కోటంరెడ్డి ఆరోగ్య పరిస్థితిపై మాజీ ఉప రాష్టపతి ఆరా

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: టీడీపీ నెల్లూరు సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పై దుండగుడు దాడి విషయం తెలిసిందే.. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్న కోటంరెడ్డికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఫోన్ చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఘటన జరిగిన తీరును, అందుతున్న వైద్యాన్ని కోటంరెడ్డి ఆయనకు వివరించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని త్వరలోనే ప్రజా క్షేత్రంలోకి వెళ్లాలని సూచించారు.

జ్యోతీ రావు పూలేకు ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు యం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతిరావ్ గోవిందరావ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడని, ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడని కాలక్రమేణా పీష్వా పరిపాలనా కాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు పూలే గా మార్పు చెందిందన్నారు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడని, ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరానివారికి కూడా బోధించవలసిరావడంతో ఉపాధ్యాయులెవరూ ముందుకు రాలేదన్నారు. చివరకు జోతిరావ్పూలే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడని, పాఠశాల నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. మనం జ్యోతిరావు పూలేను ఆదర్శం గా తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, మాధవి, సంధ్యారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

హమాలీ కూలి రేట్లు పెంపుపై

యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి పై భారీ ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు నగరం ప్రధాన వాణిజ్య కేంద్రమైన పప్పుల వీధి, స్టోన్ హౌస్ పేటలలో పనిచేయుచున్న హమాలీల కూలిరేట్లను అగ్రిమెంట్ ప్రకారం సకాలంలో పెంచాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి, సిఐటియు యూనియన్ల ఆధ్వర్యం లో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటియుసి,సిఐటియు నాయకులు మాట్లాడుతూ గడచిన కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయని,పెరిగినధరలకు అనుగుణంగాకూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. యూనియన్లకు సంబంధం లేకుండా అగ్రిమెంట్ కాలపరిమితిని యాజమాన్యం పెంచడం సరైన చర్య కాదనిఅన్నారు.కార్మికుల సమస్యల పట్లయాజమాన్యంనిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంమంచిపద్ధతి కాదని, తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాకాని పక్షంలో సమ్మె పోరాటం చేయడానికి వెనకాడబోమని అన్నారు. సామరస్యంగా చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించి నందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామాఅంకయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి.రామరాజు. టీ.శ్రీనివాసులురెడ్డి ,రమణారెడ్డి, సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,సిఐటియు నెల్లూరు నగర నాయకులు నాగేశ్వరరావు సూర్యనారాయణ, సుధాకర్, సుబ్బారెడ్డి, రమణారెడ్డి,రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మనుబోలు మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మిరెడ్డి అనారోగ్యం కారణంగా మంగళవారం సాయంత్రం చెందారు .ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు ఆయన మృతి పట్ల వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి దిగ్భ్రాంతి రక్తం చేశారు. వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రాం నారాయణరెడ్డి సానుభూతి తెలిపారు. మండల వ్యాప్తంగా వైసిపి నాయకులు అభిమానులు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఐదేళ్లపాటు సర్పంచ్ గా విశేష సేవలు అందించిన బొమిరెడ్డి వెంకు రెడ్డి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బుధవారం ఆయన అంత్రక్రియలు జరగనున్నట్టు కుమారుడు మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: దేశంలో ఎక్కడాలేని విధంగా కుల,మత, రాజకీయ పార్టీల కతీతంగా అర్హత కలిగిఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం లింగసముద్రం మండలంలోని లింగసముద్రం సచివాలయం 1పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి యంఎల్ఏ హాజరై ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.కొంతమంది సైడుకాలువలు కావాలనిఅడిగారు ,కొంతమంది సిమెంట్ రోడ్డు నిర్మించాలని యంఎల్ ఏ కి వినతిపత్రం అందజేశారు అదేవిధంగా అంబేద్కర్ నగర్ కాలనీలో కొత్తగా నిర్మించిన పోలేరమ్మ గుడికి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు యంఎల్ ఏ దృష్టికి తీసుకొని వచ్చారు స్పందించిన యంఎల్ ఏ సంబంధిత అధికారులను పిలిపించి గుర్తించిన సమస్యలను పరిష్కరించాలనిఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకిచ్చిన హామీలనువందకు వందశాతం అమలుచేసి దేశంలో కొత్తవరవడిని సృష్టించారని తెలిపారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన వల్ల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, ప్రజలనుండి మంచి స్పందన వస్తుందని అన్నారు సీయం అభివృద్ధి, సమక్షంకోసం పలుపథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలుచేస్తున్నారని అన్నారు గత ప్రభుత్వం హయాంలో ప్రస్తుత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలే బేరీజువేసుకోవాలని అన్నారు పేదలను ఆదుకుంటూ అన్నివర్గాల వారికి అండ గా సంక్షేమపథకాలను అమలు చేస్తున్న సీయం పై కొంతమంది బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించి సమస్యలు లేని గ్రామాలే లక్ష్యం గా పనిచేయాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచించారు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ గ్రామాలనుంచి రెవిన్యూ సమస్యలపై వచ్చిన వారినుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీలను పరిశీలించి వారికి న్యాయం చేయాలని తహశీల్దార్ సుధాకర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.ఆవుల. వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ చంద్రశేన్, ఎంపీపీ పెన్నా క్రిష్టయ్య, ఏపీఓ అబ్దుల్లా, మండల కన్వీనర్ తిరుపతి రెడ్డి, మండల మీడియా అధికార ప్రతినిది వరికూటి కృష్ణారెడ్డి, రామిశెట్ట మాల కొండయ్య, రాజేష్ చౌదరి, సర్పంచ్ పులి రాఘవులు, ఇంటూరి హరిబాబు, చీమల శ్రీనివాసులు, నాయకులు వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రాజకీయ నాయకుల గుప్పెట్లో పోలీసులు: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రూరల్ పోలీస్ స్టేషన్లో అరాచకాలు జరుగుతున్నాయని రాజకీయ నాయకుల గుప్పెట్లో పోలీసులు వున్నారని ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని టీడీపీ జిల్లా నేత అబ్దుల్ అజీజ్ అన్నారు. మంగళవారం ఆయన పోలీసు స్టేషన్ వద్ద మాట్లాడుతూ రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ ఎమ్మెల్యేకి బ్రోకర్లు ఉంటారన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే వృత్తి బ్రోకర్ వృత్తి అని, టిడిపి నాయకుల ఇళ్లకు ఫోన్ చేయడం బెదిరించడం వాళ్ల భార్యలతో మాట్లాడటం కండువా వేసుకోమని బెదిరించడం రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పని అన్నారు. మెడలో కండువ వేసుకున్నంతమాత్రాన ఏమవుతుంది.. మనసులో పార్టీ ఉండాలి. ఒకటికి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించింది ప్రజల పక్షాన మాట్లాడటానికి ప్రజలకు సేవ చేయడానికి రాత్రి ఒక ముసుగు, ఉదయం ఒక ముసుగు వేయడానికి కాదు.. పోలీసు వ్యవస్థ అంటే తమకు ఎంతో గౌరవం వుందని, కానీ రూరల్ ఎమ్మెల్యే చేసే బ్రోకర్ పనులకు వత్తాసు పలికితే మాత్రం ఎవరిని ఊరికే వదిలేది లేదన్నారు. నిన్న సాయంత్రం అరెస్ట్ చేసి 41 నోటీసు ఇవ్వాలి లేదా రిమాండుకు పంపాలి ఇవేవీ చేయకుండా ఇవాళ సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్లో ఎందుకు ఉంచారు. వాడి మెడలో కండువా వేస్తాం.. వీడి మెడలో కండువా వేస్తామని బ్రోకర్ పనులు చేయడానికి ఈరోజు సాయంత్రం వరకు ఉంచారా... ఎంతమంది మెడల్లో కండువా వేస్తావ్? అసలు ఎంతమంది మనసుల్లో ఉన్నావో తెలుసా? నెల్లూరు అరాచకాలకు ఊరుగా మార్చాలన్న ఆలోచన తమకు లేదన్నారు. అలాంటి ఆలోచన కూడా తాము చేయబోమన్నారు.

రక్తదాన ప్రచారం కోసం పాదయాత్ర

విశాలాంధ్ర - కావలి : 2025 సంవత్సరం నాటికి భారతదేశంలో రక్తం దొరకక ఎవరూ మరణించకూడదనే లక్ష్యంతో పాదయాత్ర చేస్తున్నట్లు ఢిల్లీకి చెందిన కిరణ్ వర్మ తెలిపారు. రక్తదాన ప్రచారం కోసం 21వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టిన కిరణ్ వర్మను స్థానిక రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ వర్మ మాట్లాడుతూ తాను మయాంక్ అనే 12 సంవత్సరాల క్యాన్సర్ బాధితుడు సకాలంలో ప్లేట్లెట్స్ దొరకక చనిపోవడం చూసి, రక్తదానంపై అవగాహన కల్పించాలని, భార్యాబిడ్డలను వదలి పాదయాత్ర చేపట్టానని అన్నారు. కేరళలో పాదయాత్ర ప్రారంభించి తమిళనాడు, కర్ణాటక, తెలంగాణా లలో పాదయాత్ర ముగించానని, ఆంధ్రప్రదేశ్ లో కొనసాగుతున్నానని అన్నారు. కావలి లాంటి చిన్న పట్టణంలో ఆధునిక హంగులతో కూడిన రక్తకేంద్రం ఉండడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలలో గుర్తింపు పొందిన రక్తదాతలు, రక్తదాన ప్రేరేపకులను కావలిలో కలవడం తన అదృష్టమని పేర్కొన్నారు. రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బి.రవికుమార్ మాట్లాడుతూ భారతదేశంలో అవసరమైన రక్తంలో 60 శాతం మాత్రమే స్వచ్ఛంద రక్తదాతల నుండి సమకూరుతుందనీ, అందువలన ఇటువంటి అవగాహన కార్యక్రమాలు అవసరమన్నారు. కిరణ్ వర్మ చేపట్టిన పాదయాత్ర లక్ష్యం నెరవేరాలని అకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో రెడ్ క్రాస్ బాధ్యులు దాకారపు రవిప్రకాశ్, దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, డాక్టర్ టి.కృష్ణారావు, డాక్టర్ నక్కా రేవంత్, డాక్టర్ నక్కా రమ్య, ఏ. జె. మల్లేశ్వరరావు, నల్లిపోగు ప్రణీత్ , బి.యస్. ప్రసాద్, అభిసాగర్, భార్గవ్ పాల్గొన్నారు.

అజీజ్‌ది దిగజారుడు విమర్శలు: కార్పొరేటర్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆరోపణలు చేసే ముందు ఆలోచించి చేయాలని.. విజ్ఞత లేకుండా దిగజారుడు మాటలు మాట్లాడితే ప్రజలు అజీజ్ పై ఉమ్మేసే పరిస్థితి ఏర్పడుతుందని 29వ డివిజన్ కార్పొరేటర్ సత్తార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని గాంధీ నగర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాణిక్యపురిలో స్థల వివాదంపై మాట్లాడారు. చాణిక్యపురికి చెందిన మస్తాన్ బీ మహిళ కలెక్టరేట్ వద్ద చేసిన ఆరోపణ సరికాదని అందుకు సంబంధించిన పత్రాలను విలేకరులకు చూపించారు.మస్తాన్ బీ అమ్మ బిబిజాన్ కొనుగోలు చేసి, ఆ స్థలాన్ని వారి పిల్లలకు రాసివ్వడం జరిగిందన్నారు. వాస్తవంగా ఆ స్థలం ఆ మహిళ (బిబిజాన్) కొన్నప్పుడు 8 అంకణాల పట్టా. అయితే 30 అంకణాల పేరిట రిజిస్ట్రేషన్ జేయించు కున్నారన్నారు. ఇది ఎలా సాధ్యమని వాస్తవాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. మస్తాన్ బీ ఈ స్థలాన్ని ఉమా, విజయమ్మ, రమణయ్య అనే ముగ్గిరికి అమ్మి దానికి అనుసందానంగా ఉన్నటువంటి రోడ్డును కూడా ఆక్రమించి అమ్మాలని ఆలోచన చేయగా అది సరికాదని చెప్పామన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే రాజకీయ కక్షతో మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ తనపైన ఆరోపణ చేయడం సరికాదన్నారు. బరితెగించి అజీజ్ మాట్లాడే మాటలు ప్రజలు అంగీకరించారన్నారు. తాను మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ ఇద్దరం వైసిపిలో కార్పొరేటర్లుగా గెలిచామని, అజీజ్ భాయ్ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో మేయర్ అయ్యాడని, తల్లిపాలు తాగి తల్లి రొమ్ము గుద్దిన చందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గెలిచి టిడిపి పంచన చేరారన్నారు. ఆ సమయంలో వైసీపీ నుంచి పార్టీ మారామని తనకు కోటి రూపాయల వరకు ఆఫర్ ఇచ్చారని తాను ఎట్టి పరిస్థితులలో పార్టీ మారనని చెప్పనన్నారు. సత్తార్ పేదల డాక్టర్ అని, ఏ పార్టీ వారిని అడిగిన తన గురించి చెబుతారన్నారు. తాను ఆర్.ఎం.పి. డాక్టర్ గా పేదలకి వైద్యం అందిస్తున్నానని, ఫీజు ఇస్తే తీసుకుంటానని, లేదంటే ఊరుకుంటానని, ఎవరి జోలికి తాను పోనన్నారు. ఆ స్థల వివాదంలో ఏ విచారణకైనా తాను సిద్ధమని డాక్టర్ సత్తార్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ సాయి రెడ్డి, మస్తాన్ బీ నివాస ప్రాంతం మహిళలు పాల్గొన్నారు.